# మరో సావిత్రి

## పాలగిరి వేణు




"అట్లాంటిక్ సముద్రం ఎంతలోతు ?"

"..............."

"జూన్ మాసంలో హిమాలయాలమీద వుష్ణోగ్రత ఎంత ?..."

"..............."

"ఆదివారం నాడు విజయవాడ నుండి బయల్దేరే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కు ఎన్ని బోగీలుంటాయి ?...."

"..............."

"బోయింగ్ 747 ఆకాశంలో ఎన్ని అడుగుల ఎత్తులో ఎగురుతుంది...?"

మూడేళ్ళనుండి ఎన్నో యింటర్వ్యూలకు హాజరవుతూ యిలాంటి పిచ్చి ప్రశ్నలతో విసిగి వేసారిపోయిన శేఖరానికి ఎలాంటి జవాబు లీయాలో కూడ తెలుసు.... కాని తనకు వుద్యోగం అవసరం.... సార్ ! నేను మూడేళ్ళ క్రితం ఎమ్. కాం ఫస్టుక్లాసులో పాసయ్యాను. మీరు 'సబ్జక్టు' మీదగాని, ప్రస్తుత రాజకీయ తదితర పరిస్థితుల గురించిగాని అడగండి సార్ !.... అంతేగాని యిలాంటి ప్రశ్నలతో.."

"చూడు మిస్టర్ ! ఇది యింటర్వ్యూ.... ! 'ఎలాంటి ప్రశ్నలేయాలో నాకు తెలుసు.... తెలిస్తే జవాబులు చెప్పు.... నీవు చేయబోయే యీ క్లార్కు వుద్యోగానికి ఎలాంటి అర్హత వుండాలో మాకు తెలుసు...."

"ఆ - కాదు సార్ ! నేను చెప్పేది వినండి...."

"అనవసరం.... అయినా నీవు హరిజనుడివా ?...."



**పోటీలో కన్సొలేషన్ బహుమతి రు.150 పొందినకథ**

"..............."

"గిరిజనుడివా ?"

"..............."

"వోనీ వెనకబడిన తరగతికి...."

"..............."

"ఒక్క ఫస్టుక్లాసు తప్ప నీదగ్గర ఏ అర్హత లున్నాయని యీ వుద్యోగాన్ని యీయమంటావు....? ఎక్కడైనా అనుభవం...."

"లేదండీ, మూడేళ్ళనుండి ప్రతి యింటర్వ్యూకు వెళ్ళడమే నా అనుభవం....!"

"సారీ! మిస్టర్!! మీరెళ్ళొచ్చు...."

"సార్! యీ వుద్యోగమొస్తుందని ఎంతో నమ్ముకున్నాను.... దయచేసి కనికరించండి.... మా నాన్న ఎన్నో ఆశలు పెట్టుకుని బ్రతుకుతున్నారు సార్.... ప్లీజ్...."

"పుల్లారావ్! ఇతణ్ణి బయటకి తీసికెళ్ళు.... ఇంకొకరిని రమ్మని చెప్పు...", అంటూ ఆఫీసరు ఇంటర్వ్యూ ఫైల్స్‌లోకి దూరిపోయాడు....

"సార్! సార్!!"

"లాభంలేదు స్వామీ! అయ్యగారు చెప్పారంటే అంతే... పద పద..." అంటూ శేఖరాన్ని ఆ గదినుండి బయటకు లాక్కొచ్చేశాడు పుల్లారావ్....

ఏమిటిదంతా? ఎందుకిలా జరుగుతోంది? పిచ్చి ప్రశ్నలతో వేధించడమేనా? తను చదువుకున్న చదువుకు, తను పిలవబడిన వుద్యోగానికి యిలాంటి యింటర్వ్యూలు ఎలాంటి న్యాయం చేకూరుస్తాయి...?

ఏదో యింటర్వ్యూ అంటూ పెట్టి, వచ్చిన వాళ్ళను తలా తోకా లేని ప్రశ్నలడిగి, ఆ కొద్దిసేపు వాళ్ళను ఏడ్పించి ఒట్టిచేతులు చూపడమేనా?

అప్లికేషన్స్‌తోపాటు, ఏదో రూపంగా డబ్బు గుంజటం ఓ పెద్ద వ్యాపారమయింది ప్రస్తుతం.... ఆ డబ్బు వెనకాల ఎంతమంది నిరుద్యోగుల కన్నీళ్ళున్నాయి....?

కులం, మతం, ధనం, పక్షపాతం యివి తన్ను వెక్కిరిస్తున్నాయి. మూడేళ్ళనుండి.... ప్రతీ యింటర్వ్యూ కూడ తను నెగ్గుతానని ఎంతో మానసిక బలం వుండేద మొదట్లో.... ఉద్యోగం ఎండమావిలా తయారయింది.... ప్రపంచంలోని అన్ని దుష్టశక్తులూ ఏకమయి తన్ను నిరుద్యోగిగా చిరకాలంగా వుండాలని ఆశీర్విదిస్తున్నాయి....

ఈ రోజు వుదయం చెట్టుకింద చిలక జోస్యంకూడ చెప్పింది... తనకు యీ ఇంటర్వ్యూలో బాగా చేస్తాడని, వుద్యోగం అంటూ తప్పక వస్తుందని.... తనెంతో ఈ జోస్యాన్ని విశ్వసించాడు.... మానసికంగా బలవంతుడయ్యాడు కాని.... ఓడిపోతున్నాడు... భగవంతుడు తననెందుకు హింసిస్తున్నాడు? ఏ తప్పు చేశానని? అగ్రకులంలో పుట్టడం తప్పా? ఏ హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల్లో తనెందుకు పుట్టలేదు.... కులప్రాతిపదికపై, రిజర్వేషన్ల మూలంగా కనీసం ఓ చిరుద్యోగమైనా సంపాదించలేకపోయాడు. ఈ ప్రభుత్వం.... యీ సమాజం ఎందుకింత నీచంగా చూస్తోంది నిరుద్యోగాన్ని.... ఎంతో బాధపడిపోతున్నాడు శేఖరం...

ఆ రోజు బియ్యం కొనడానికి వున్న మూడు రూపాయల్ని తెచ్చుకున్నాడు....

బస్సు టికెట్టుకుగాను, చిలక జోస్యానికి గాను రెండు రూపాయలు ఖర్చయ్యాయి...

ఉదయం పదిగంటలకన్న యింటర్వ్యూ, మధ్యాహ్నం రెండు గంటలకు మొదలయ్యింది....

ఆకలితో కడుపులో ప్రేగులు మెలి తిరుగుతున్నాయి....

తను ఎం. కాం పాసుకావడం తండ్రి తను చేస్తున్న వుద్యోగం నుండి రిటైరు కావడం ఒకేసారి జరిగాయి.... ఆ రోజునుండీ తల్లిదండ్రులకు ఓ గుదిబండలా తయారయాడు.... తండ్రి రాజారావు ఏదో వుద్యోగం చేశాడన్న మాటేగాని ఓ ఎర్రకానీ కూడ వెనకయ్య లేకపోయాడు.... తను చదువుకు చేసిన అప్పులు, వడ్డీ తీర్చడానికి అతడి సంపాదనంతా ఖర్చయిపోయింది....

పనుయంకూడా లేదు.... వెంటనే బయల్దేరి పరబ్రహ్మంగార్ని కలవాలి. తనెప్పుడో ఓ వారపత్రికలో చదివిందికూడాను. ఓ కిడ్నీని ఎవరికైనా అనారోగ్య దృష్ట్యా అవసరమొచ్చినవారికి యీవచ్చునని, యిచ్చిన వారికి ఏలాంటియిబ్బందులు వుండవనిరాశారు. శారీరకంగా పర్వాలేదు



**జత**

"నువు రఘు దగ్గర తీసుకున్న అప్పు వసూలుకు అతనికి ఓ జత చెప్పులు అరిగిపోయాయిటగా" అడిగాడు రంగనాథ్, అప్పారావుని.

"అతన్ని తప్పించుకోడానికి నాకు రెండు జతలు అరిగాయి" చెప్పాడు అప్పారావు.

—కె. కృష్ణ (హనుమకొండ)

ఛీ! ఛీ!! యీ యింటర్వ్యూవల్ల యింట్లో అందరూ వుపవాసముండాల్సివస్తుంది...

'టీ' తాగుదామనుకున్నాడు శేఖరం... కాని వున్న ఒక్క రూపాయతో యింటికి తిరిగి బస్సులో వెళ్ళాలి...

కనీసం మంచినీళ్ళతో పొట్ట నింపుదామనుకున్నాడు శేఖరం.... ముందుకు కదిలాడు...

"బాబూ!"

తిరిగి చూశాడు శేఖరం....

ఎదురుగ్గా పుల్లారావ్!.... చేతిలో సిగరెట్.... నోట్లో కిళ్ళీ....

"అప్పట్నుంచి చూస్తున్నా బాబూ మీ వాలకాన్ని...ఎంతో యిదయిపోతున్నారు....గొప్ప చదువులు చదవటమేకాదు...బాబూ: దానికి తగ్గట్టు యింగితజ్ఞానం కూడా వుండాలి.... ఆ ఆఫీసరు బాబు డబ్బుతినే మనిషి....ఓ ఐదువేలు పడేయండి....ఒక్క నిముషంలో మీ చేతికి ఆర్డరు తెచ్చిస్తా..." అంటూ పుల్లారావు ఒక్కసారి ఖాండ్రించి వుమ్మేశాడు....

"ఐదువేలా?" అంటూ విస్మయంగా పైకనేశాడు శేఖరం....

"మీ కిచ్చే వుద్యోగాన్ని బట్టి రేటు...ఇదే ఆఫీసరు ఓ ఇరవై వేలు ఖర్చుపెట్టి తను ఆ ఉద్యోగాన్ని సంపాదించాడు....అందుకనే డబ్బును లంచంగా పుచ్చుకొని వుద్యోగాల్ని అమ్మేయటం తెల్సిందా?...." శేఖరం తలూపలేదు....ఎంత సులభంగా చెప్పాడు పుల్లారావు....తన దగ్గర ఐదువేలు కాదుకదా ఐదు రూపాయల్లేవే? మరెలా?....నాన్నగారికిచెప్తే



## కలం స్నేహం

తాతారావు కలం స్నేహం కోసం ఇలా రాశాడు.

"నాకు నడవడం, తినడం, నిద్రించడం, అవసరమైతే పరిగెత్తడం, కళ్ళతో చూడడం, చెవులతో వినడం హాబీలు"

—బి. రత్నశిఖామణి (చేటకూరు)

....పాపం ఆయన ఎక్కణ్ణించి తెస్తాడు..." ఎవరిస్తారు? ఏం చూసి? వున్న పెంకుటిల్లు కూడ రేపో, మాపో మార్వాడికి చెందుతుందో? మరెలా?....

"చూడు బాబూ! మీకు మూడురోజులు టైమిస్తున్నాను.... ఆ 'టైం' లోపుగా డబ్బు కట్టేయాలి.... ఎక్కువ ఆలోచించకండి. మూడు రోజుల పైముందిగా.... ఏదో మీమీద జాలిపడి యీ సంగతి చెప్పానేగాని లేకపోతే వేరే 'కేసు' పట్టుకొంటే ఇంకో రెండు వేలు ఎగస్త్రాగా లాగొచ్చు...నన్ను నమ్మండి.... ఇంకో మాట మీ చేతిలోకి ఆర్డరు అందిచేశాకనే డబ్బివ్వండి ..సరేనా! యిక వెళ్లండి...చూడు బాబూ! చాయ్ పైసలివ్వరా!...."

జేబుల్లోంచి రూపాయిబిళ్ళను పైకితీసి, పుల్లారావు చేతిలో పెట్టాడు శేఖరం....కాని పుల్లారావు, శేఖరాన్ని పిల్చి తిరిగి యిచ్చేశాడు ఆ రూపాయి బిళ్ళను...

బస్సు ఎక్కలేదు శేఖరం....నడుస్తున్నాడు. పుల్లారావు చెప్పిన విషయం అతడి చెవుల్లో కందిరీగలా రొదపెట్టోంది....ఐదువేలను ఎలా సంపాదించాలి?....తన మూడేళ్ళ అనుభవంలో యిలా లంచాలు తీసుకుని వుద్యోగలిస్తారని చాల సార్లుగా విన్నాడు. కాని యీ 'ఛాన్సు' తనకు మొదటిసారిగా తగిలింది....వదల కూడదు....అయినా ఏ రోజుకారోజు గడవటమే కష్టంగావుందే....అల్లాంటప్పుడు.... నాన్నకు వచ్చే జీతం, పెన్షనుతో ఎలా కుటుంబాన్ని నడిపిస్తుందోగాని ఆ భగవంతుడికే తెలియాలి....లాభంలేదు....ఐదువేలు దొరకవు.... ఉద్యోగమూ దొరకదు....నిరాశగా అడుగులేస్తూ యింటికి చేరుకున్నాడు శేఖరం....అప్పుడు సాయంకాలం ఆరుగంటలయింది....

"ఏమయింది శేఖరం.... వెళ్ళిన ఇంటర్వ్యూ!..." అడగాలని సావిత్రి ముందు కొచ్చిందేగాని శేఖరం ముఖకవళికలు చూశాక మౌనంగా వుండిపోయింది....ఆమె కళ్ళల్లో నీళ్ళు కదిలాయి...

రాజారావు మాత్రం అడిగాడు....

"ఏమవుతుంది నాన్నా! మామూలే! అయినా ఒక్క సంగతి మాత్రం తెల్సింది....ఒక్క ఐదు వేలుంటే ఒక్క నిముషంలో వుద్యోగం మన దవుతుంది...."

"అంటే లంచమా?"

"అది ఏపేరైనా! ఉద్యోగం మాత్రం దొరుకుతుంది....అయినా మనకా అదృష్టం ఎక్కడుంది?" ఎంతో బాధగా అన్నాడు శేఖరం...

శేఖరం ముఖంలో కదిలే నిరాశ, నిస్పృహ లనుచూసి చలించిపోయారు రాజారావూను... సావిత్రీ...

చెప్పలేనంత దుర్భర దారిద్ర్యం...ఇంటిపై తెచ్చిన అప్పుకువడ్డీ....షావుకారికొట్లు అరువు.... పాల బాకీ....ఇల్లాంటివెన్నో తమ జీవితాలను ముసుగపెట్టుంటే ఆ ఐదువేలు ఎలా దొరుకుతాయి....

ఆ రోజు రాత్రి ఆ యింట్లో ఎవరూ ఎంగిలి పడలేదు....

* * *

ఆకాశమంతా చిక్కటి....నల్లటి చీకటి... చల్లనిగాలి....మట్టి వాసన...ఏ నిముషంలో నైనా వర్షం....నిముషం దాటకుండానే సన్నటి జల్లు....

సాయంకాలం ఏడుగంటలయింది....మసక మసగ్గా చీకటి....ఆ వీధిలైట్లు ఎప్పుడూ వెలగవు....

సావిత్రి కిటికీ చువ్వల్ని పట్టుకొని వీధి వైపు చూపు నిల్పింది....చూపుల్లో ఆతృత... వీధిలో కదులుతున్న ప్రతి కదలికలోనూ రాజారావు వస్తున్నట్లే భ్రమ....వర్షం వచ్చేలోపుగా యింటికొస్తే బావుణ్ణు....అయినా తన పిచ్చిగాని, రాత్రి ఎనిమిదిలోపుగా ఆయన ఎప్పుడొచ్చారు గనక....ఈదురుగాలి ఎక్కువై కిటికీ రెక్కలకు ప్రాణం పోస్తోంది....సావిత్రి వీధివైపునుండి చూపులు మాత్రం తప్పటం లేదు....

పోయిన పని కాలేదేమో? ఇంత వయస్సులో ఓ చిన్న అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో చిన్న గుమాస్తాగా కాలంవెళ్ళ తీస్తున్నాడు రాజారావు...రెండు వందల జీతం మీదుగా.... కంపెనీ యజమాని దగ్గర్నుండి ఓ ఐదువేల రూపాయల్ని అడ్వాన్సుగా అడిగి తీసుకోవాలని అనుకున్నాడు రాజారావు....మరి అడిగాడో లేదో? డబ్బుతెస్తే బావుణ్ణు...

వర్షం ఎక్కువయింది....జల్లు ఒక్కసారిగా కిటికీలోంచి దూరి సావిత్రిని తడిపింది.... వీధంతా నిర్మానుష్యంగా వుంది....కిటికీ మూసింది సావిత్రి....

శేఖరం ఓమూల కూచునిజోగుతున్నాడు.... చేతిలో ఏదో లావాటి పుస్తకం....

## కన్సొలేషన్ బహుమతి

ముప్పైసంవత్సరాల క్రితం బెంగుళూరు దగ్గర ఓ కుగ్రామంలో పుట్టాను. తిరపతి, విజయవాడలలో చదివాను. ఫెర్టిలైజర్ సిటీలో ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అకౌంట్స్ ఆఫీసర్ గా వుద్యోగం చేస్తున్నాను

ఏభై కధలకుపైగా వివిధ పత్రికలలో వచ్చాయి. నేను రాసే ప్రతి కధనూ చదివి, సమీక్షించి, విమర్శిస్తూనే సహకరించే ఊర్మిళాదేవి మా ఆవిడ. హాబీలంటూ ప్రత్యేకంగా ఏమీలేవు. అవకాశమున్నప్పుడల్లా ఏదో ఒకటి రాయాలనే తపన వుంది. నా కధ 'మరో సావిత్రి'కి కన్సొలేషన్



బహుమతినిచ్చి ప్రోత్సహించిన ఆంధ్రభూమి వారపత్రిక సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.

—పాలగిరి వేణు

అదోరకమైన పిచ్చివాడిలా కన్పిస్తున్నాడు శేఖరం సావిత్రి కళ్ళకు....

ఉద్యోగాన్ని గురించి ఆలోచిస్తూ, తిండి నిద్ర కరువయి ఆరోగ్యాన్ని మరింత పాడు చేసుకున్నాడు శేఖరం .... శేఖరాన్ని చూసి మరింత కుమిలిపోయింది సావిత్రి....

తలుపు మీద చప్పుడవుతోంది....తలుపు తీసింది సావిత్రి....ఎదురుగ్గా రాజారావు.... తడిసి వచ్చాడు....

"శేఖరం పడుకున్నాడా ?"

"ఇప్పుడే పడుకున్నాడు...."

"ఏమైనా తిన్నాడా ?"

"ఆ : .... డబ్బు గురించి మీ యజమానిని అడిగారా ?...."

"అడిగాను....ఐదు వేలను ఓ ఐదు రూపాయలడిగినట్లు అడుగుతున్నానని కసురు కున్నారు...నా బదులుగా శేఖరాన్ని వుద్యోగంలో చేరమన్నాడు....తప్పు మనది సావిత్రి. ...మా యజమాని అంత డబ్బు నా మీద ఎలాంటి భరోసాతో యిస్తాడు చెప్పు....

మన అవసరాల్ని తీర్చాలంటే నేను చేసే వుద్యోగం గొప్పదా ? వచ్చే ముష్టి రెండొందలు...మార్వాడీ దగ్గరకెళ్ళి అడిగాను.... ప్రార్థించాను....

ఇంకోసారి డబ్బు మాట ఎత్తితే ఇల్లు ఖాళీ చేయిస్తానని బెదరించాడు....శేఖరానికి యీ వుద్యోగం ప్రాప్తం లేదు....అంతే!"

అన్ని రాత్రుల్లాగే ఆ రాత్రికూడ గడచిపోయింది.

ఆ మధ్యాహ్నం.... శేఖరం అలా బయటకెళ్ళాడు రాజారావు తన ఫ్యాక్టరీకెళ్లాడు. రేడియోలో ఒక ప్రకటన వచ్చింది ఆ సమయంలో.... పరబ్రహ్మం అనే ప్రముఖ వ్యాపారవేత్త భార్యకి రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, ఎవరైనా కిడ్నీయిస్తే కొంటామని.... పరబ్రహ్మంగారి అడ్రస్ కూడ యిచ్చారు. సావిత్రి యింకేం ఆలోచించ లేకపోయింది. గుండెల్ని తొలుస్తున్న సమస్యకు ఓ విరుగుడు లాంటి సమాధానం దొరికింది. శేఖరాన్ని పీడిస్తున్న యీ నిరుద్యోగానికి ఓ చక్కటి పురిత్రాడు. జీవితంలో ఆడి, ఓడి అలసిపోయిన సావిత్రి తీసుకున్న నిర్ణయం గొప్ప ఆధారం. జీవితంతోటి ఆలోచనలన్నీ యీ ఒక్క నిర్ణయం తోటే పటాపంచలవుతాయి.

పరబ్రహ్మంగారి భార్యకు తన 'కిడ్నీ'ని యిస్తుంది.... వచ్చేడబ్బుతో శేఖరానికి వుద్యోగం కొంటారు... ఇది ఒక వ్యాపార సరళి.... శేఖరం వుద్యోగంలో చేరుతాడు. సుఖ సంతోషాదులతో జీవిస్తాడు. వాడికి పట్టిన గ్రహణం యీ రోజుతో అఖరు. ఏ కష్టమైనా ఎక్కువ కాలం నిలవనట్లే శేఖరం జీవితం యీ నిరుద్యోగం అనే వూబిలోంచి బయటపడాలి. ఈ సంగతి రాజారావుకు చెప్పాలి.... ఆయన అనుమతి తీసుకోవాలి ? ఊహూ ! తను తీసుకున్న నిర్ణయం రాజారావు భరించగలడా ? యీ వూహకే కందిపోయింది సావిత్రి మనసు.... ఊహూ ! ఆయనకు గాని, శేఖరానికి గాని యీ సంగతి అసలు చెప్పకూడదు ! తను చేస్తున్న త్యాగం వున్న ఒక్క కొడుకు గురించేగా !....

శేఖరం డబ్బు కట్టడానికి యింకో రోజుంది.... డబ్బు కట్టకపోతే యింకో కాకి తన్నుకుపోతుంది ఆ వుద్యోగాన్ని ...

సమయంకూడా లేదు.... వెంటనే బయల్దేరి పరబ్రహ్మంగార్ని కలవాలి.... తనెప్పుడో ఓ వారపత్రికలో చదివింది కూడాను ... ఓ కిడ్నీని ఎవరికైనా అనారోగ్య దృష్ట్యా అవసరమొచ్చినవారికి యీయవచ్చునని.... యిచ్చిన వారికి ఎలాంటి యిబ్బందులు వుండవని రాశారు.... శారీరకంగా ఎలాంటి యిబ్బందికి గురైనా ఫరవాలేదు.... శేఖరానికి వుద్యోగం దొరికితే చాలు.... వాడైనా తాము అనుభవిస్తున్న యీ ముళ్ళకంప జీవితానికి దూరంగా వుండాలి.... యిలా ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్న సావిత్రిని, రాజారావు వచ్చి లేపాడు....

"సావిత్రీ ! ఈ మధ్యాహ్నం రెండు గంటల బస్సులో హైదరాబాద్ కెళ్తున్నా.... నేను వచ్చేందుకు రెండు వారాలు పట్టవచ్చు.... మా యజమాని హైదరాబాద్‌లో యింకో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ పెడుతున్నాడు... అక్కడ పని చేయటానికి వెళుతున్నా వచ్చాక ఓ ఏభై పెంచుతానన్నాడు మా యజమాని .. శేఖరం సంగతి జాగ్రత్త ... మన కష్టాలు యిప్పుడు కాకపోయినా రేపైనా తీరుతాయి.... వాణ్ణి వుద్యోగం గురించి బాధ పడవద్దని చెప్పు...."

"అల్లాగే..."

రాజారావు వెళ్ళిపోయాడు.... యీ ముసలి




## గోల్డ్ మెడల్ ?

"యూనివర్సిటీకి ఫస్ట్ వస్తే గోల్డు మెడల్ ఎందుకిస్తారు ?" అడిగాడు పాపారావు అప్పారావుని.

"ఉద్యోగం ఎలాగూ దొరకదు కదా, అవసరమయినప్పుడు అమ్ముకుంటారని" చెప్పాడు అప్పారావు

-ఆర్. శ్రీనివాసరావు (హనుమకొండ)

అయిందా ?



-మల్లిక్



### థాంక్స్

"అర్జెంటుగా నీ నగలన్నీ తీసియి. ఇనప్పెట్టెలో పెట్టేస్తాను" అన్నాడు లాయర్ రంగనాథ్ భార్యతో.

"ఎందుకు ?" అడిగింది భార్య ఆశ్చర్యంగా.

"వేపే రోజు గట్టిగా వాదించి ఓ దొంగను విడుదల చేయించాను. వాడిపుడు థాంక్స్ చెప్పడాని కొస్తాడు" అన్నాడు లాయర్ రంగనాథ్.

—సిరిసిల్లా రశీద్ శశక్ (దోమకొండ)

తనంలో ఎందుకీ వుద్యోగం... పోనీ శేఖరాన్నీ పని చేయమంటే... ఊహూ... వాడు ఎం. కాం. ఫస్టుక్లాసులో పాసయ్యాడు.... యిల్లాంటి చిన్న వుద్యోగం ఛీ.... ఛీ !! వాడు మంచి వుద్యోగమే చేయాలి....

సావిత్రి తలుపుకు తాళంవేసి, పరబ్రహ్మం గారి అడ్రస్సు పట్టుకుని బయల్దేరింది.... ఇల్లు కనుక్కోవడం పెద్ద కష్టమనిపించలేదు.... అప్పటికే పరబ్రహ్మంగారి యింటి వసారాలో చాలమంది వున్నారు.... అందరూ 'కిడ్నీ'ని అమ్మటానికి వచ్చినవాళ్ళు.... అందరి ముఖాల్లోను దీనత్వమే...చూద్దాం.... అన్నిటికీ భగవంతుడే.... దీంట్లోకూడా పోటీయేనా ?

ఎవరో డాక్టరు వచ్చినవాళ్ళని వరసగా పరీక్షలు చేస్తున్నారు.... సావిత్రినికూడా పరీక్ష చేశారు.... యూరిన్, బ్లడ్ పరీక్షలు జరిపారు.... బి.పి.పి.కూడ చేశారు.... సావిత్రి అన్ని విధాల మంచి ఆరోగ్యంగా వుందని ధృవీకరించి పరబ్రహ్మంగారి భార్యకు, సావిత్రి కిడ్నీని 'ట్రాన్స్‌ప్లాంట్' చేయవచ్చునని చెప్పారు ఆ డాక్టరు.... ఎంతో సంతోషించింది సావిత్రి... శేఖరంచేసే వుద్యోగానికి మించిన గొప్ప ప్రయోజనం.... సార్థకం తను చేసే చిన్నపాటి త్యాగంలో వేదనుకుంది సావిత్రి... మాటలురాని మూగదానిలా డాక్టరుగారు చెప్పిన విషయాలన్నిటికి 'వూ' కొట్టింది సావిత్రి.... ఈ జీవితంలో జీవమనే శూన్యంలో దుర్భర దారిద్ర్యంలో ఎలా బ్రతకాలో అర్థంకాక, తన కళ్ళముందు మానసికంగా, శారీరకంగా అలిసి, సొలిసిపోయిన శేఖరం అమాయకపు చూపులకు.... సావిత్రి త్యాగం గొప్పదనుకుంటే తప్పులేదు.... డాక్టరుగారితో సావిత్రి తన ఆర్థిక పరిస్థితి చెప్పుకుని ఏడ్చింది.... డాక్టరుగారు చాల జాలిపడ్డారు. మరుసటిరోజు రమ్మని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి పంపాడు డాక్టరు....

డాక్టరుగారు, సావిత్రి ఆర్థిక దుస్థితి పరబ్రహ్మానికి చెప్పి, ఓ ఐదువేల రూపాయల్ని ముందుగా యిప్పించాడు ఆదాజే.... ఆ అందుకున్న డబ్బు ఎంతో బరువుగా అన్పించింది సావిత్రికి.... సావిత్రి ఆ డాక్టరుగారి కాళ్ళ ముందు పడి అనేక కృతజ్ఞతలు చెప్పుకుంది... ఆ భావోద్వేగానికి డాక్టరుగారు తట్టుకోలేక ఆమెకు నమస్కరించాడు... ఇంటికి చేరుకుంది సావిత్రి .... నాలుగ్గంటలయింది అప్పుడు...

"ఎక్కడికెళ్ళావమ్మా యింతసేపూ...."

"శేఖరం మీ నాన్నగారు డబ్బుపంపారు.... వెంటనే ఆ ఆఫీసర్‌కు డబ్బిచ్చి ఉద్యోగాన్ని తెచ్చుకో... వెంటనే వెళ్ళు.... 'టైం' కూడా లేదు...." అంటూ సావిత్రి డబ్బు తీసి శేఖరం చేతిలో పెట్టింది....

శేఖరం ఆ డబ్బు అందుకుని పరుగెత్తి కెళ్ళాడు....

ఆ డబ్బు ఎలా సంపాదించిందో....? ఎలా వచ్చిందో ? అడగలేదు శేఖరం.... వాడి ఆతృతను చూసి సంతోషించింది సావిత్రి...

రేపు ఉద్యోగంలో చేరిపోతాడు శేఖరం.... రాజారావు ఆశ్చర్యపోతాడు యీ మార్పుకు.... వాలు కుర్చీలో జారగిలాపడి కళ్ళు మూసుకుంది సావిత్రి.... ఆమె కనుకొలకుల్లోంచి రాలుతున్న కన్నీరు చెంపలను దాటాయి.


ఇంకో గంటలో వచ్చేశాడు శేఖరం.... ముఖంలో సంతోషం తాండవిస్తోంది....

"అమ్మా ! నన్ను రాజమండ్రికి పోస్టు చేశారు.... రేపే చేరాలని ఆదేశిస్తు ఆర్డరు యిచ్చారమ్మా ఆఫీసరుగారు.... ఈ రాత్రికే నా ప్రయాణం... అక్కడకు వెళ్ళాక పరిస్థితుల్ని మీకు తెలియచేస్తాను.... సరేనా...." అంటూ శేఖరం సంబరపడసాగాడు.... రాజారావును అన్ని విధాలా స్తుతించాడు శేఖరం... పిచ్చిగా నవ్వుకుంది సావిత్రి.

శేఖరంముఖంలో తాండవిస్తున్న ఆనందాన్ని చూసి మరింత పొంగిపోయింది సావిత్రి.... శేఖరం వెళ్ళడానికి కావాల్సిన వాటిని చకచక సమకూర్చింది. శేఖరం మొట్టమొదటి సారిగా తలి దండ్రుల్ని విడిచి ఒంటరిగా వెళ్తున్నందుకు ఎంతో బాధపడ్డాడు. తల్లిని పట్టుకొని ఏడ్చేశాడు. సరైన యిల్లు చూసి వుత్తరంరాయ్. వెంటనే వచ్చేస్తాం అంటూ సమాధాన పరిచి సాగనంపింది సావిత్రి....

ఒంటరిగా పడుకున్న సావిత్రికి ఆ రాత్రంతా నిద్రపట్టలేదు.... అవును.... తనకు ఆపరేషన్ చేసేటప్పుడు శేఖర్‌గాని, రాజారావుగాని వూళ్ళో వుండకూడదు. తను చేసే త్యాగాన్ని వాళ్ళు సహించలేరు. ఇల్లాంటి డబ్బుతోనా నాకు

తగాదాలు —పండరినాథ్



# స్నేహలత

■ ఎ. లవ్‌కుమార్
ఇంటర్, వయసు 17సం. చిత్రలేఖనం. పుస్తకాలు చదవడం. కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ ఎ. శ్రీరామమూర్తి వి.డి.ఓ వండిగ్యవల్లి 523184. ప్రకాశం జిల్లా.

• టి. గురులింగస్వామి
వయసు 17సం. ఇంటర్ ఫొటోగ్రఫీ కవితలు వ్రాయడం కలం స్నేహం అభిరుచులు. సన్నాఫ్ టి. రామచంద్ర ఇంటి నెం. 8/281 అనంతపురం.

◦ టి. సుధాకర్
బి.యస్సీ. వయసు 20సం॥లు. ఫొటోగ్రఫీ చిత్రలేఖనం కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ టి. వేణుగోపాలరావు ఇంటి నెం. 14/70 ఇ/8 హరనాథపురం నెల్లూరు 3.

• టి.ఎస్.ఎం. ప్రసాద్ నాయుడు
మెడికో వయసు 20సం॥లు. సినిమాలు చూడడం. నవలా పఠనం కలం స్నేహం హాబీలు సి.ఎం.హెచ్ మెడికల్ కాలేజీ, ఏలూరురోడ్డు గుడివాడ 521301.

• పి. శారద
ఇంటర్ వయసు 18సం॥లు కలం స్నేహం నవల పఠనం ఫొటోగ్రఫీ అభిరుచులు 7/8 రాము బిల్డింగ్స్. పెద్దకాపు. లే అవుట్. తిరుపతి-517501.

• సి.ఎస్. మురళీకృష్ణ
బి.ఎ. వయసు 23సం॥లు పత్రికా పఠనం, సినిమాలు చూడటం హాబీలు. 1-4-5 బ్రాహ్మణవీధి, నాయుడుపేట-524126, నెల్లూరుజిల్లా.

• ఎ. భార్గవ
బి.టెక్ వయసు 20సం. కథలు వ్రాయడం, సంగీతం వినడం, కలం స్నేహం హాబీలు. రూ. నెం. 4, కిట్స్ హాస్టల్ కాకతీయ కెనాల్ క్యాంప్, వరంగల్-506015

• ఎస్. మురళీమోహన్‌రావు
ఇంటర్, వయసు 21సం. కలం స్నేహం, స్టాంపుల సేకరణ చదరంగం, క్యారమ్స్ ఆడటం ఇష్టాలు కేరాఫ్ ప్రభు మెడికల్ స్టోర్స్, వనిపెంట, కడపజిల్లా-516178

◦ బి. వెంకటరెడ్డి
బి.ఎ. వయసు 19సం. ప్రకృతి ఆరాధన. నవలాపఠనం అభిరుచులు. ఇంటి నెం. 6-4-52/ఎ రామగిరి, నల్గొండ-508002

• జె. సాల్మన్ జవహర్‌లాల్
బి.కాం. ద్వితీయ వయసు 18సం. కలం స్నేహం; ఆటలు ఆడటం ఇష్టాలు. కేరాఫ్ యు.ఎస్. రాజ్యలక్ష్మి కన్నవారితోట నాలుగవ లైను, గుంటూరు-522004.

• పి. చంద్రశేఖర్
వయసు 17సం. పత్రికా పఠనం. కలం స్నేహం. కవితలు రాయడం. హాబీలు. సన్నాఫ్ పి. కృష్ణయ్య కారణి 518598 చిత్తూరు జిల్లా

• డా॥ ఆర్ సింహాచలం నాయుడు
మెడికల్ ఆఫీసర్. టెన్నిస్ ఆడటం నవలాపఠనం హాబీలు. కోమటిపల్లి-532565. విజయనగరం జిల్లా

◦ బి. అరుణ
18సం॥ ఇంటర్ ద్వితీయ కలం స్నేహం. పుస్తక పఠనం. ఫొటోగ్రఫీ హాబీలు. కేరాఫ్ బి.వి. రామారావు, కాటమాటేశ్వరం-534305 పశ్చిమ గోదావరి జిల్లా.

• కె. సత్యనారాయణ సింగ్
యం.కాం వయసు 22సం. కలం స్నేహం పత్రికా పఠనం ప్రయాణాలు ఇష్టాలు ఇంటి నెం 8-3-18 కొత్తపేట ఒంగోలు-523002.

• పి.యస్.యమ్. బాబు
బి.కాం సి.ఎ. వయసు 23సం. కలం స్నేహం, సినిమాలు చూడడం నవలా పఠనం హాబీలు. ఇంటి నెం. 211.4 సెవెంత్ మూడవ క్రాస్ రోడ్, హనుమంతనగర్ పోస్టు, శ్రీనగర్, బెంగుళూరు-560050.

• యం. విశ్వరూపాచారి
వయసు 27సం. వైదర్శి, కలం స్నేహం పత్రికా పఠనం, ప్రయాణాలు చేయుట ఇష్టాలు. గవర్నమెంటు యునాని డిస్పెన్సరీ బుద్ధం 522117. గుంటూరు జిల్లా.

◦ పి. భవానీ పద్మలక్ష్మి
వయసు 17సం. ఇంటర్ నవలా పఠనం, సంగీతం కలం స్నేహం ఇష్టాలు కేరాఫ్ పి. వెంకటేశ్వరరావు కానుకుర్తివారి వీధి, విజయనగరం 2.

• యం.టి. రస్కిన్
బి.ఎ. ఫైనల్ వయసు 18సం. కలం స్నేహం నవలలు చదవడం, క్రికెట్, షటిల్ ఆడటం అభిరుచులు. సన్నాఫ్ యం. రాజారత్నం నాటివాడ పోస్ట్, వయా రంపచోడవరం తూర్పుగోదావరి జిల్లా-533288

• ఎ. సురేష్
బి.టెక్. క్రికెట్ ఆడటం. స్టాంపుల సేకరణ పుస్తక పఠనం కలం స్నేహం ఇష్టాలు. వీనస్ హాస్టలు, ఎన్.బి.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజి, విద్యానగర్ పోస్ట్, నెల్లూరు జిల్లా-524413. ✱

---

వుద్యోగం వచ్చిందని శేఖరం.... సావిత్రికి బదులుగా తను తన 'కిడ్నీ' యిచ్చే వాణ్ణిగా అంటూ బాధపడే రాజారావు .... దూరంగా వుండాలి....

ఆ రాత్రి గడిచింది భారంగా....

ఆ రోజు మధ్యాహ్నం... ఆపరేషను బల్ల మీద పడుకుని వుంది సావిత్రి.... మెల్లగా శరీరంలో వణుకు.... గుండెదడ....ధైర్యంగా వుండిపోయింది సావిత్రి... ఎదురుగ్గా శేఖరం...రాజారావు లీలగా కన్పిస్తున్నారు సావిత్రికి. డాక్టర్లు ఆపరేషన్ మొదలెట్టారు. ఓ ఆరగంట గడిచాక సావిత్రి కుడివైపు వున్న మూత్రపిండం బావు బతుకుల్లో వున్న పరబ్రహ్మం భార్యకు 'ట్రాన్స్‌ప్లాంట్' చేయబడింది.... ఎప్పటికో తెలివివచ్చింది. అదో రకమైన నొప్పి. నీరసం... నిస్త్రాణ....

ఓ వారం రోజులు ఆస్పత్రిలోనే వుండాల్సి వచ్చింది సావిత్రికి.... పూర్తిగా విశ్రాంతి తీసుకున్నాక యింటికొచ్చింది... శేఖరం వుద్యోగంలో చేరానని, జీతం కూడ ఓ ఎనిమిది వందలు వస్తాయని.... ఇల్లు గురించి వేటాడుతున్నానని....రాశాడు.

బరువైన పనులు చేయకుండా, బలమైన తిండి తింటూ ఇంక వారం గడిచాక పూర్తిగా ఆరోగ్యాన్ని పొందింది సావిత్రి.... చేతిలో వున్న ఇంకో ఐదువేలకు రామారావు వచ్చాక అప్పులు తీర్చాలని నిర్ణయించుకుంది సావిత్రి.

రెండు రోజులయ్యాక రాజారావు వచ్చాడు. శేఖర్ వుద్యోగం సంగతి చెప్పింది. ఆ ఆఫీసరే శేఖరమ్మీద జాలిపడి, డబ్బు తీసుకోకుండా వుద్యోగం యిచ్చాడని చెప్పింది. కష్టాలు తీరిపోతున్నాయని ఎంతో ఆనందంగా చెప్పింది సావిత్రి. ఆపరేషను సంగతి సమయం చూసుకొని చెప్పాలని నిర్ణయించుకుంది.

లేకపోతే రాజారావు తట్టుకోలేడు... మరో రెండు రోజులు గడిచాయి.

రాజారావుకు వున్నట్లుండి పొత్తి కడుపులో పోటు....ఎక్కువగా యూరిన్ పోవటం.... వెన్నులో ఏదో కదలిక.... స్పృహ తప్పి పడిపోయాడు తన టేబుల్‌మీదే రాజారావు....

రాజారావును ఆస్పత్రిలో చేర్చారు... సావిత్రి తనకు ఒంట్లో నీరసంగా వున్నా రాజారావుకు అన్ని సపర్యలూ చేస్తోంది... అన్ని పరీక్షలు జరిపారు డాక్టర్లు... తేల్చిందేమిటంటే....

రాజారావుకు రెండు కిడ్నీలు పూర్తిగా పాడయ్యాయని.... ఎవరైనా యిస్తే వెంటనే 'ట్రాన్స్‌ప్లాంట్' చేస్తే బ్రతుకుతాడని... గుండె బ్రద్దలయింది సావిత్రికి...

సావిత్రి కిటికీగుండా ఎక్కడో చూస్తోంది.. చూపులు అనంతం కపటల.... ✱